ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 30-08-2025



# పంచాయతీ ఓటర్ల లెక్క సిద్ధం

వరంగల్, ఆగస్టు 29 : గ్రామాల్లో ఎన్నికల హడావుడి మొదలైంది. గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శించడంతో ఆశావాహులతో పాటు గ్రామీణుల్లో ఎన్నికలపై ఆసక్తి చోటుచేసుకుంది. ఓటర లెక్క తేల్చి గ్రామాల్లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రదర్శించారు. గ్రామాల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాలను రూపొందించే క్రమంలో ఒకే కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండే విధంగా సవరించారు. మృతిచెందిన ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించారు. కొత్త ఓటర్లను జాబితాలో చేర్చారు. అధికారులు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. జిల్లాలో 200 మంది ఓటర్లు ఉన్న గ్రామాల్లో 1734పోలింగ్ కేంద్రాలు, 400 ఓటర్ల వరకు 468 పోలింగ్ కేంద్రాలు, 650 ఓటర్ల వరకు ఉన్న పంచాయతీల్లో 76 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. పంచాయతీ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని సిద్ధం చేస్తున్నారు. 260 సర్పంచ్‌లు, 2268 వార్డులకు ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంచారు. సర్పంచ్ ఎన్నికలకు పెద్ద బాక్సులు, వార్డు సభ్యులకు చిన్న బ్యాలెట్ బాక్సులు జిల్లాకు వచ్చాయి. జిల్లాలో పోలింగ్ స్టేషన్ల పక్రియను కూడా పూర్తి చేశారు. అంతకుమించి ఓటర్లు ఉంటే రెండో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తారు. 200 మంది ఓటర్లు ఉన్న చోట ఒక ప్రిసైడింగ్ అధికారి ఒక పోలింగ్ అధికారి ఉంటారు. 201 నుంచి 400 వరకు ఒక ప్రిసైడింగ్ అధికారి ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 వరకు ఉంటే ప్రిసైడింగ్ అధికారితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులను నియమిస్తారు.




# నిరుపేదల సొంత ఇంటి కల ప్రభుత్వ లక్ష్యం

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఇంకా వేగవంతం కావాలి**

**-ఎప్పటికప్పుడు దశల వారీగా నగదు జమ**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

రఘునాథపల్లి,ఆగష్టు 29( ప్రజాజ్యోతి)ః నిరుపేదలకు సొంత ఇంటి కల సాకరం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

మిగతా 9లో...

## ములుగు జిల్లాలో 234 లక్షలతో

# అభివృద్ధి పనులు



- ప్రతి మహిళా మహిళా సంఘాల్లో చేరాలి
- ప్రతి మహిళకు అన్నగా నిలుస్తున్న సిఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

మిగతా 9లో...

## ఉద్యమకారుల పోరం జిల్లా మైనారిటీ కార్యవర్గ సభ్యులుగా ఏం.డీ.మైనొద్దీన్

**-ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం కోసం కృషి చేయాలి**

**ఉద్యమకారుల పోరం ఉమ్మడి జిల్లా చైర్మన్ నందగిరి రజినీకాంత్**

**సంగెం,ఆగస్టు29(ప్రజాజ్యోతి):**తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం తెలంగాణ పునర్నిర్మాణం కోసం



ప్రతి ఒక్క ఉద్యమకారుడు పాటు పడాలని వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల పోరం చైర్మన్ నందగిరి రజినీకాంత్ అన్నారు.అనంతరం ఉద్యమకారుల పోరం వరంగల్ జిల్లా మైనారిటీ విభాగం కార్యవర్గ సభ్యుడిగా మహ్మద్ మైనొద్దీన్ ని నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల పోరం జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం

**నర్సంపేట/ప్రజాజ్యోతి:**నర్సంపేట మున్సిపాలిటీ పట్టణంలోని పదో వార్డులో గలపోచమ్మ ఆలయంలో



మహాగణపతికి ప్రముఖ పూజారి రామకృష్ణ అయ్యగారిచే మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ నర్సంపేట పట్టణం పదో వార్డులోని ప్రజలు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని,ఈరోజు గనంగాపూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. తదనంతరం పోచమ్మ ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మహాన్నదాన కార్యక్రమాన్ని తాజా మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ కుటుంబ సభ్యులచే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని పోచమ్మ తల్లి యువ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి నర్సంపేట పట్టణంలోని పుర ప్రముఖులు వైద్యవేత్తలు, ప్రముఖ వ్యాపారవేత్తలు, ప్రముఖ విద్యావేత్తలు, వార్డులోని ప్రజలు మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి ప్రతి ఒక్కరికి మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మా ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలపడం జరిగినది.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




**రఘునాథపల్లి, ఆగస్టు 29( ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వై కుమార్ గౌడ్ క్రీడాకారులు, క్రీడాభిమానులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని 'జాతీయ క్రీడా దినోత్సవం'గా జరుపుకోవడం గర్వకారణమన్నారు. నా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం నా కర్తవ్యం అన్న ధ్యాన్ చంద్ మాటల స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, మాజీ ఎంపీటీసీ మల్లాపురం లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొడగాని మోహన్ రావు, మరియు మినుముల వెంకట్ రెడ్డి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడాకారుడు మరియు జనగామ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి మర్కాల యాదిరెడ్డి, ,టిన్నికైట్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు ముసిపట్ల విజయ్,నూనెమంతలా యాకస్వామి, మినుముల శ్రీనివాస్ రెడ్డి,ముప్పిడి సాంబ,మరకాల మహేందర్ రెడ్డి,దుబ్బాక హరీష్,ఎడ్ల బాలరాజు,బాల్నే పర్శరామ్,కోళ్ల రాజు గౌడ్,రంగు శ్రీనివాస్, సందీప్ రెడ్డి, రసమల్ల మలేష్, శాగా శ్రీనివాస్, కబ్బడి క్రీడాకారులు కుమార్, ప్రభాస్, సాంబాశివుడు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి




**చెన్నారావుపేట ఆగస్ట్ 29( ప్రజా జ్యోతి):** ఝల్లి గ్రామానికి చెందిన నాంపెల్లి చిన్న నర్సయ్య మరణించిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు, చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి వారి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ జరుపుల మారి బిక్షం, జరుపుల ప్రవీణ్, మెండె విజేందర్,అంబాల రంజిత్ కూమార్, మహమ్మద్ ఆసిఫ్,కొర్ర శివ, మహేందర్, శ్రీను, చిలుపూరి వీరాస్వామి, బిట్ల శ్రీనివాస్, నాంపెల్లి రవీందర్, స్వామి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ ప్రజాసంఘం ఆత్మకూరు మండల అధ్యక్షులుగా ఉడుత రాజేందర్

**ఆత్మకూర్,ఆగస్టు29(ప్రజాజ్యోతి):** తెలంగాణ బీసీ ప్రజాసంఘం ఆత్మకూరు మండల అధ్యక్షులుగా ఉడత రాజేందర్ ని నియమించామని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం రోజున తెలంగాణ బీసీ ప్రజాసంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం వరంగల్ ఓ సీటీ లో జరిగింది.ఈ సందర్భంగా ఉడుత రాజేందర్ మాట్లాడుతూ..బీసీల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని,ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం వరంగల్ నగర యూత్



అధ్యక్షులు రవి సాగర్ పాల్గొన్నారు.

## ఘనంగా "తెలంగాణ బీసీ ప్రజాసంఘం" ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భారత్**

**సంగెం,ఆగస్టు29(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజాసంఘం రెండవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ ఓ సిటీలోని తెలంగాణ బీసీ ప్రజాసంఘం తాత్కాలిక కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భారత్ సంఘం జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడ్డ తెలంగాణ బీసీ ప్రజాసంఘం రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగిందని,ఈ రెండు సంవత్సరాలలో అనేక బీసీ ఉద్యమాల్లో పాల్గొని ప్రతి ఒక్క బీసీ ఉద్యమానికి తన వంతు పాత్ర ఉందని అన్నారు.రానున్న రోజుల్లో బలమైన శక్తిగా అవతరించి బీసీలు అభివృద్ధికి పాటుపడదామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర నాయకులు వాసం సాంబయ్య,వాసం సురేష్,పాల రంజిత్ కుమార్,చిత్తారి



రజిత సంజీవ్ కుమార్,గుడికందుల వీరేశం,మాదినేని మల్లేష్,రవి సాగర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు తురాయి రజిని,వరంగల్ నగర అధ్యక్షులు గొగ్గల సాంబయ్య,జిల్లా మహిళా నాయకులు పద్మ,సుజాత,శ్రీవిద్య,హరిత,కొప్పుల రవి,కిషన్,రాజు,బషీర్,మడిశెట్టి చందు,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై నిఘా పెంచాలి

**-మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి -పెండింగ్ కేసులపై సమీక్షించి వేగం పెంచాలి**

**-జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే క్రైమ్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సాధించాలని సైబర్ నేరలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మహిళల భద్రత విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాత్రి వేళలో పహర నిర్వహిస్తూ మద్య%శ%% నిషేధం పై నేరగాల పై పోలీస్ అప్రమత్త ఉండాలని అదే కాకుండా పోలీస్ స్టేషన్లో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. నేరగాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రాత్రి వేళలో పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్నలను పొందాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే




సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, డిఎస్పీలు, సిఐలు,ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పిఎచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**-ప్రజల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి**






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంఎచ్ఓ డాక్టర్ మధుసూదన్ .శుక్రవారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి, ఉద్యోగులు హాజరు వివరాలు, రికార్డుల పరిశీలన చేసి ఓపిలో ఏ ఏ రకాల సేవలు చేస్తున్నారో . ఏ ఏ వ్యాధుల వ్యాధులవారు ఎక్కువ వస్తున్నారో అని పరిశీలించారు.వర్షాకాలంలో ఎక్కువ వర్షాలు కురుస్తున్నందున, వాగులు వరదలు ఎక్కువగా రావడంలో రోడ్లు వంతెనలు తెగిపోయి రాకపోకలకు అంతరాయం జరుగటానికి ఆస్కారం ఉంటుందనీ ప్రజల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రసవ సమయం 15 రోజుల లోపు ఉన్నవారందరిని మహదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి కు గాని భూపాలపల్లి ప్రభుత్వ డిస్ట్రిక్ట్ ఆసుపత్రి కి గాని ముందస్తుగా పంపించాలని ఆదేశించారు .వర్షాకాలంలో గ్రామ పరసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అవగాహనా చేయాలనీ. నీటి నిల్వలు ఉన్నట్లేతే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, లాంటి వ్యాధుల గురౌతారు, కావున గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు, అదే విధంగా పలిమెల మండల కేంద్రం లోని నిర్మాణంలో ఉన్న నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనము నిర్మాణ పనులను ఏ స్థాయిలో జరుగుతున్నాయో స్వయంగా పరిశీలించారు.ఆయన వెంట డాక్టర్ సందీప్,డాక్టర్ కళ్యాణి,డాక్టర్ జగదీష్ ఖన్నా లు పాల్గొన్నారు.

# తెల్లారేసరికి వారి పోలంను బురద పొలంగా చేసిన దుండగులు

**-వేసిన నాటును ట్రాక్టర్ దున్నించిన దుండగుడు**

**-ఆరుకాలం కష్టపడి మడులను వేసుకున్న మహిళ పోలం మడులను చెడగొట్టిన వైనం**

**-న్యాయం చేయాలని అధికారులకు ఫిర్యాదులు**



**పర్వతగిరి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దళిత మహిళా రైతు చిదురు వెంకటమ్మకు వారసత్వంగా పర్వతగిరి బైపాస్ రోడ్డుకు కుడివైపు అసైన్డ్ భూమి సర్వేనెంబర్ 731/3 లో మూడు ఎకరాల 27 గుంటలు ఉండగా మొదట నుండి ప్రభుత్వం నుండి తదుపరి వారసత్వంగా మామ తరువాత భర్తకు..భర్త చనిపోయిన తర్వాత నుండి భూమిని సాగు చేస్తూ వచ్చానని,గతంలో అనేకసార్లు పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి ఏలాంటి సంబంధం దస్తావేజులు లేకుండా పొలం నాదంటూ పోలాన్ని దున్ననివ్వకుండా అనేకసార్లు అడ్డుకుంటే స్థానిక పోలీస్ స్టేషన్లో యంఆర్ఓ ఆఫీస్ లో ఫిర్యాదు చేయగా కోర్టుకు వెళ్ళమని తెలిపారని, కోర్టు వెళ్ళగా కోర్టు నుండి కూడా చీదురు వెంకటమ్మకు అనుకూలంగా తీర్పు వచ్చిందని వెంకటమ్మ తెలిపారు.. బంగారం కుదువపెట్టి తను నాటువేసిన పొలాన్ని ట్రాక్టర్ తో దున్నారని పంట నష్టం కలిగించారని ట్రాక్టర్ యజమాని పై పోలాన్ని చెడగోట్టినందున ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని వారితో ప్రాణహాని ఉందని అధికారులను వెంకటమ్మ వేడుకుంటున్నారు.



ఫిర్యాదు అందింది దర్యాప్తు చేస్తున్నాం- ఎమ్మార్వో వెంకటస్వామిమండల కేంద్రంలోని సర్వే నెంబర్ 731 కింద అసైన్డ్ ల్యాండ్ వందల ఎకరాల్లో ఉంది. అందులో రైతులకు కొందరు పంటలు పండించుకునేది వాస్తవమే. వెంకటమ్మ చేసిన ఫిర్యాదు అందింది సంబంధిత అధికారులతో సర్వే చేయించి దర్యాప్తు చేస్తున్నారు. నాటు వేసిన పొలాన్ని చెడగొట్టడం చాలా తప్పు సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తున్నాను.

# గణేష్ మండపం వద్ద కుంకుమ పూజలు

**అధిక సంఖ్యలో హాజరైన మహిళలు**





**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 29:** భూపాలపల్లి పట్టణంలోని పలు కాలనీలలో గణేష్ మండపాల వద్ద శుక్రవారం రోజున కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. కుంకుమ పూజలలో భాగంగా జి.ఎం.ఆర్ నందను వెంచర్ లోని గణేష్ మండపం వద్ద 50 మంది మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లాల శ్రీలత సదానందం దంపతులు గణపతి పూజ నిర్వహించారు. గణపతి పూజ మరియు కుంకుమ పూజల అనంతరం గ్యాదంగి సమంత తిరుపతి,కొలుగూరి జ్యోతి విజయ్ దంపతుల సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిఎంఆర్ అభివృద్ధి కమిటీ సభ్యులు, జిఎంఆర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు మహిళలు సుజాత, శాంత, శిరీష, విజయ, కళావతి, జ్యోతి, సమంత, సుప్రియ, శ్రీలత, కోమల, సరిత వెన్నెల, సుమ, తో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు

**-ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి గర్వకారణమైన హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.అనంతరం క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, జిల్లా క్రీడలు, యువజన సర్వీసులు శాఖ అధికారి రఘు, విద్యాశాఖ అధికారి రాజేందర్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, పరిశ్రమల శాఖ జిఎం సిద్దార్థ, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎల్ జైపాల్, క్రీడాకారులు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హైవే బ్రిడ్జి ఎత్తు పెంచాలని ఎమ్మెల్యేకు వినతి



**నెక్కొండ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** అలంకానిపేట కాంగ్రెస్ నాయకులు నర్సంపేట దొంతి మాధవ రెడ్డిని కలిసి నాగపూర్-విజయవాడ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిపై ఉన్న వంతెన ఎత్తును పెంచాలని వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం 14 అడుగుల ఎత్తులో నిర్మిస్తున్న వంతెనను 20 అడుగులకు పెంచాలని వారు కోరారు. ఈ విషయమై మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ద్వారా అనుమతులు ఇప్పించాలని నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని అభ్యర్థించారు. అలంకానిపేట వద్ద నిర్మిస్తున్న వంతెన ఎత్తు తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడానని, వంతెన ఎత్తు పెంచే విషయంలో తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలంఖానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రావణ్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇడంపాక ప్రకాశం, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు రామూర్తి, యూత్ అధ్యక్షులు కొమ్ము దయకర్, సీనియర్ నాయకులు ఎడ్ల సురేందర్, మాదాసు సారంగం, గాజుల వెంకటేశ్వర్లు, ఎడ్ల లచ్చిబాబు, ఆకుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా దొరకలేదని రైతుల బతుకులు ఆరిపోతున్నాయి

**- యూరియా కొరతతో పత్తి చేను పీకి వేసిన రైతు**

**పర్వతగిరి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):** యూరియా కష్టాలు రోజురోజుకు రైతులను వేధిస్తూనే ఉన్నాయి. రోజుల తరబడి గంటల తరబడి వర్షంలో.. ఎండలో నిలబడిన చెప్పులు అరిగేలా పిఎసిఎస్ ల చుట్టు ఫర్టిలైజర్ షాప్ ల చుట్టు తిరిగిన యూరియా దొరకక పోవడంతో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏబి తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్టి తండాకు చెందిన భూక్య బాలు అనే రైతు యూరియా బస్తాలు సకాలంలో అందకపోవడంతో ఎకరం 20 గుంటల పత్తి చేనును కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం పీకేశాడు. తనకు ఎనిమిది ఎకరాల చేలుక ఎకరం 20 గుంటల పొలం ఉందని, వారం రోజుల నుంచి యూరియా బస్తాల కోసం తిరిగి



తిరిగి విసుగు చెంది పత్తి చేను పీకేసినట్లు రోదిస్తూ తెలిపారు.

# రాజేశ్వరి సేవ సదన్ అనాధ వృద్ధ ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ సి. విక్రమ్




**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ జనగాం (కోర్ట్) జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ రాజేశ్వరి సేవ సదన్ అనాధ వృద్ధ ఆశ్రమం ,గిర్నిగడ్డ, జనగాంను శుక్రవారం సందర్శించడం జరిగినది. ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. భోజన వసతులు ఎలా ఉన్నాయి , టైం టు టైం పెడుతున్నారా, వృద్ధులకు ఎవరన్నా రక్తసంబంధీకులు ఉన్నారా, వారి పిల్లలు ఏం చేస్తున్నారు, ఈ ఆశ్రమంలో ఉండటానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్య పెన్షన్ వస్తుందా అని అందరిని అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమము బ్యాడ్ స్మెల్ రావటంపై అక్కడ ఉన్న సిబ్బంది మరియు ఆశ్రమం నడుపుతున్న నిర్వాహక్కు రాలిని పిలిచి నేను మరొకసారి సందర్శిం చినప్పుడు ఇలాంటి వాసన రాకూడదు అని హెచ్చరించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంచారు. వయోవృద్ధుల చట్టాల గురించి వృద్ధులందరికీ వివరించడం జరిగినది. అలాగే పిఎల్వీలు (పారా లీగల్ వాలంటీర్లు) ఈ వృద్ధాశ్రమంలో ఉన్న వారి సమస్యలను, పూర్తి వివరాలను వ్రాతపూర్వకంగా సేకరించి డిఎల్ఎస్ఏ జనగామ వారికి అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి సేవాసదన్ అనాధ ఆశ్రమము నిర్వాహకురాలు రాజేశ్వరి, పి. ఎల్వి శేఖర్, పి. ఎల్ వి. జితేందర్ పాల్గొన్నారు.

# బ్యాంక్ లో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశం

**- "ప్రజాజ్యోతి" వరుస కథనాలకు ఉన్నతాధికారుల స్పందన**

**- విచారణకు ఆదేశం**




**మహాముత్తారం,ఆగస్టు 29. ప్రజాజ్యోతి:** మండల కేంద్రములోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో జరిగిన అక్రమాల గురించి "ప్రజాజ్యోతి" వరుసగా వార్త కథనాలు ప్రచురించడం జరిగింది.దీనిపై స్పందించిన సంభందిత బ్యాంక్ ఉన్నతాధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు.విచారణ అధికారి పూర్వ బ్యాంక్ మేనేజర్ రామును ప్రజాజ్యోతి వివరణ కోరగా బాధితురాలు కొప్పుల చంద్రక్క బ్యాంక్ ఖాతా నుండి వేరే వ్యక్తికి డబ్బులు బదిలీ అయినది నిజమే అని నిర్ధారించారు.బాధితురాలికి న్యాయం జరిగేలా డబ్బులు రికవరీ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.సంభందిత బ్యాంక్ మేనేజరుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలను తీసుకుంటామని విచారణ అధికారి రాము తెలిపారు.ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రజలు ఎవరు కూడా మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. విచారణ అధికారి పలువురిని విచారించగా వారు కూడా బ్యాంక్ లో మోసం జరిగినది వాస్తమేనని ఇందులో చాలా మంది మోసపోయిన వారు ఉన్నారని పలువురు విచారణ అధికారి రాముకు తెలిపారు.ఈకార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర పుల్ సింగ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాధారపు స్వామి, రామటెంకి సమ్మయ్య, బాధితులు కొప్పుల చంద్రక్క, రవి తదితరులు పాల్గోన్నారు.

# కాలుకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నగాడి పెల్లి యాకయ్య కు 5000 ఆర్థిక సహాయం

**ఎస్ ఆర్ ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి ఆగస్టు 29 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్ర వారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన గాడిపెల్లి యాకయ్య కు కాలుకు గాయమై చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, తాటికాయల కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ పాఠశాలలో కృత్రిమ మేధ, డిజిటల్ లిటరసీ పై అవగాహన కార్యక్రమం



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 29:** కృత్రిమ మేధ, డిజిటల్ లిటరసీ పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో నిర్వహించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితము, భౌతిక రసాయన శాస్త్రంలో కృత్రిమ మేధా డిజిటల్ లిటరసీ ప్రవేశ పెట్టడం కోసం జిల్లా స్థాయిలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆదర్శ పాఠశాల గణపురంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే.లక్ష్మణ్ ప్రారంభించారు దీంతో విద్యార్థుల్లో కృతమ మేధ సాంకేతిక నైపుణ్యం డిజిటల్ లిటరసీ పై అవగాహన కల్పించిన శాస్త్ర సాంకేతిక వైపు తీసుకెళ్లి విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలు అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశంగా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ .తిరుపతి జిల్లా రిసోర్స్ పర్సన్స్ సూర్యనారాయణ, ప్రవీణ్ కే.అశోక్ జి.తిరుపతి ప్రతి పాఠశాల నుండి గణిత భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గణపతి రూపంలో గణపేశ్వరుడు

**పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 29:** కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వినాయక చతుర్థి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గణపేశ్వరుడిని గణపతి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక చతుర్థి నవరాత్రుల్లో స్వామివారిని గణపతి రూపంలో అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ రకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అభివృద్ధిలో భాగంగానే కూల్చివేత, అభివృద్ధిని అడ్డుకోవడం టీఆర్ఎస్ నాయకులకు తగదు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 29:**
గణపురం చెరువు కట్ట పై టూరిజం హబ్ ఏర్పాటులో భాగంగా రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుంది, కట్టకు రిటర్నింగ్ వాల్ రోడ్డు వేయడం జరుగుతుంది, తొలగించిన సంత స్థలంలో ఒక ఎకరం ప్లేస్ లో సీసీ రోడ్డు వేసి టాయిలెట్స్ వెనుకకు జరిపి కట్టి అదే ప్లేస్ లోసంత నిర్వహణ బతుకమ్మ ఆడుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి కూల్చివేతకు ఐబీ అధికారుల పర్మిషన్ తీసుకొని అధికారులే దగ్గరుండి కూల్చి వేయడం జరిగింది. దానిని బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోకుండా, ఎమ్మెల్యే గారిని బదనం చేస్తున్నారు,ఆర్ఎస్ నాయకులకు ఇన్ని రోజులు గుర్తుకు రాలేదా మా ఊరి సంత ఏ రోజైనా దానిలో సంత నిర్వహించార. సంత జరిగితే రోడ్డుమీనే జరుగుతుంది 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మా ఊరి సంతలో ఎందుకు నిర్వహించడం లేదని అధికారులను గాని ప్రజా ప్రతినిధులను గాని అడిగిన పాపాన పోలేదు వేసిన తాళం వేసినట్టే ఉండేదని కాంగ్రెస్ పార్టీ మండల పక్షాన మీకు తెలియజేయడం జరుగుతుంది.భూపాలపల్లి శాసనసభ్యులుగా ఎన్నికై 20 నెలల కాలంలో గణపురం చెరువు కట్టకు సిసి రోడ్డు ఘనపేశ్వరాలయం కు సిసి రోడ్డు అదే విధంగా 100 ఫీట్ల రోడ్డు మంజూరు చేయించుకొని వచ్చి గణపురం మండలం భూపాలపల్లి ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచిన మా నాయకుడిని చూసి కళ్ళు కుట్టి ప్రజల ఆస్తిని ధ్వంసం చేస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు చౌకబారు మాటలు మాట్లాడుతున్నారు అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారు రానున్న స్థానికైనా ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్తారని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్ . మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. మండల కోఆప్షన్ సభ్యులు ఎమ్డికో చోటేమియా, మాజీ సర్పంచ్ నారగని దేవేందర్, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, వార్డు మెంబర్లు గంధం ఓదాకర్,మామిళ్ల మల్లేష్, ఎస్ కే జానీ, ఎస్ కే సైదులు, దేవేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నష్టం

**-నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి-బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**-మోసర్లకుంట గండిని పరిశీలించిన నాయకులు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 29:**
సింగరేణి అధికారుల నిర్లక్ష్యం వల్లే ఓసి త్రీ ద్వారా ముసర్లకుంటకు భారీగా వరద నీరు చేరి గండి పడిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని నగరంపల్లి మొసర్లకుంటకు గండిపడి పంట పొలాలు వరదలకు దెబ్బతిన్న ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంట కింద 20 ఎకరాల భూమి నీట మునిగి ఇసుక మేటలు వేశాయని దీంతో తీవ్రంగా నష్టపోయారని సింగరేణి సంస్థ కూడా బాధ్యత వహించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఈడ బోయిన సంతోష్, సీనియర్ నాయకులు ఈడబోయిన గట్టయ్య, జాలి గపు రవి, కోదాడ ధనంజయ, దెబ్బేట,, రమేష్, రైతులు శ్రీనివాస్ ఎల్లయ్య, రమేష్ ,పౌనూర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తులను ద్వసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**





**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 29:**
గణపురం మండల కేంద్రంలో గత 20 ఏండ్ల నుండి నిర్వహిస్తున్న వారాంతపు సంత ప్రాంతంలో మా ఊరి సంత పేరుతో నిర్మించిన కూరగాయల రేకుల షెడ్లు, మూత్రశాలలను గురువారం జేసీబీ సాయంతో కూల్చివేసే క్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడిన విషయం విధితమే.శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గణపురం మండల కేంద్రానికి చేరుకొని కూల్చివేతలు చేపట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగడి నిర్వహించుకునే ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్లు, అలాగే వారాంతపు సంతలో కూరగాయలు అమ్ముకునే వారికి సౌకర్యవంతంగా ఉండేలా షెడ్లు గత ప్రభుత్వ హయాంలో నిర్మిస్తే, ఈ ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించిన ఆస్తిని ఎటువంటి ముందస్తు నోటీసులు,పర్మిషన్ లేకుండా కూల్చివేతలు చేపట్టడం సరైన పద్ధతి కాదని,ప్రజల ఆస్తిని కూల్చివేసిన వారి పై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహారావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్, ఐలోని రామచంద్ర రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి,గంజి జనయ, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి,మామిండ్ల సాంబయ్య, రాజిరెడ్డి,మల్లారెడ్డి,జిల్లాయూత్ నాయకుడు గాజర్ల చింటుగౌడ్,వాజిద్కొమురయ్య,శ్రీనివాస్,యాకయ్య,రఘు,తదితరులు ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**రోడ్డుపై గుంతలు పూడ్చిన నాయకులు**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 29:**
బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నగరంపల్లి, అప్పయ్య పల్లి గ్రామాల మధ్య గుంతలు పడిన రోడ్డును పూడ్చారు బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు కు ఒసి-3బాధిత గ్రామాలు నగరంపల్లి గ్రామం లోని ముసర్ల కుంట గండి పడి నగరంపల్లి అప్పయ్యపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బంది కలిగి సీతారాంపూర్, బంగ్లాపల్లి, అప్పయ్య పల్లి నుండీ మండల కేంద్రం లోని పాఠశాలల కు వెళ్లే విద్యార్థులు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో భాగంగా రోడ్డు పై ఏర్పడ్డ గుంతలను పుడ్చారు అనంతరం నవీన్ రావు మాట్లాడుతు సింగరేణి యాజమాన్యం యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టి ఆయా గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు భూక్యా హరిలాల్, ఇనుగాలా మొగిలి నాయకులుమామిడిపల్లి మల్లన్న, మైదాం శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

**వివిధ పార్టీ ప్రతినిధులను కోరిన**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని దానిపై శుక్రవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని, జిల్లాలోని వార్డులలో గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 29, 30 తేదీలలో అందచేయాలన్నారు. జిల్లాలో 12 మండలాలలోని 280 గ్రామపంచాయతీలలో 2534 వార్డులకు గాను 2534 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళా ఓటర్లు 2,02,906 ఉండగా పురుషులు 1,98,466 ఇతరులు 8 మొత్తంగా 4,01,380 ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు. సెప్టెంబర్ రెండవ తేదీన ఫైనల్ లిస్ట్ రూపొందించడం జరుగుతుందన్నారు. ఓటరు మార్పులు, చేర్పులు కూడా దరఖాస్తులు అందించవచ్చునన్నారు. బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి బృంగి భాస్కర్, పి ప్రశాంత్ ,భారత రాష్ట్ర సమితి రావెల రవి, బి. నవీన్ నాయక్ ,బిజెపి ఏ. విజయభాస్కర్, సిపిఎం బి. వెంకట మల్లయ్య ,సిపిఐ సాప్పరి సోమయ్య ,టిడిపి టీ. అజయ్ కుమార్, ఆర్టిఏ సభ్యులు అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మేడారం మహా జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

**- అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా ఉండాలి**

**- అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**

**పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** జనవరి 28 నుండి 31వతేదీ వరకు జరగనున్న మేడారం మహా జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలని, ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని మేడారం లోని ఐటిడిఏ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్,ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రాలతో కలిసి పూజారులు,వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్ రీ డెవలప్మెంట్ ప్లాన్ ను ఆర్కియాలజిస్ట్,వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనులు ఏఏ దశలో ఉన్నయో వివరాలను మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..మేడారం శాశ్వత అభివృద్ధి పనులను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఫలితంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. జాతర లోపు మొదటి విడత పనులను పూర్తి చేయాలని అన్నారు. గద్దల ప్రాంగణం విస్తీరణ గోవిందరాజు,పగిడిద్దరాజు ల గద్దెల స్థలం మార్పులు క్యూ లైన్ల విస్తరణ నూతన మీడియా పాయింట్ భవనం సిఎం అతిథి భవనం పూజారుల వసతి భవనం తదితర నిర్మాణాలకు త్వరిత గతిన టెండర్లు పూర్తి చేయాలన్నారు. భక్తులకు సులువైన దర్శనం కలిగే విధంగా గద్దెలను వరుస క్రమంలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. వందల ఏండ్లు నిలిచేలా గిరిజన దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.మేడారం మహా జాతరపనులను సకాలంలో పూర్తి చేయాలని,అన్ని పనులు నాణ్యతతో శాశ్వతంగా నిలిచే విధంగా ఉండాలని,అన్ని శాఖల అధికారులు సమన్వయం తో కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు,పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గా రావు,ఈఓ వీరస్వామి, ఇంజనీరింగ్ శాఖల అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో జాతీయ క్రీడా దినోత్సవం



**చేన్నరావుపేట ఆగస్టు 29( ప్రజా జ్యోతి):** అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా ధ్యాన్చంద్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు ప్రిన్సిపల్ శ్రీమతి చిట్టా జ్యోతి అదేవిధంగా ఫిజికల్ డైరెక్టర్ రమేష్ సార్ ఆధ్వర్యంలో క్రీడలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను స్టేజి మీద విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించడం జరిగింది. ఇందులో విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రిన్సిపల్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం అంతా పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

**- 163 వ జాతీయ రహదారిని ముంచెత్తిన వరద నీరు- అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు**

**- పలు గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు**




**వాజేడు, ఆగస్టు 29, (ప్రజాజ్యోతి):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, కడెం ప్రాజెక్ట్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, లక్ష్మీబ్యారేజ్ (మేడిగడ్డ)తో పాటు మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు ఇంద్రావతి నది నుండి భారీగా వరద నీరు వస్తున్నందున (సమ్మక్క సాగర్ ప్రాజెక్టు) తుపాకులగూడెం బ్యారేజ్ గేట్లు ఎత్తి నీటిని వదలడంతో దిగువన గోదావరినది పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి ఉధృతంగా పెరిగి ఉగ్రరూపం దాలుస్తూ ప్రవహిస్తుండడంతో గోదావరిలో నీటి ప్రవాహం భారీగా పెరుగుతూ ములుగు జిల్లాలోని వాజేడు మండలం పేరూరు వద్ద సిడబ్ల్యూసి అంచనా ప్రకారం శుక్రవారం సాయంత్రానికి 16.6 మీటర్లకు చేరడంతో తెలంగాణ,చత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని టేకులగూడెం గ్రామం వద్ద 163 జాతీయ రహదారిపై రేగిమాగు వాగు లోలెవెల్ మంతెన నీట మునిగింది. దీంతో అంతరాష్ట్ర రాకపోకలు స్తంభించాయి. ప్రమాద భరితంగా ఉన్నందున తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణాను పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బారిగేట్లు ఏర్పాటుచేసి వరద నీటిలో అటువైపు ఎవరు దాటకూడదని హెచ్చరికలు జారీ చేశారు. అలాగే చంద్రుపట్ల క్రాస్ రోడ్డు నుండి పేరూరుకు వెళ్లే రహదారిలో మర్రివాగు లోలెవెల్ వంతెన, గుమ్మడిదొడ్డి నుండి వాజేడుకు వెళ్లే కొంగల వాగు లోలెవెల్ వంతెన, పూసూరు నుండి బొమ్మనపల్లి, ఏడ్జర్లపల్లి వెళ్లే రహదారిలో బొమ్మనపల్లి వాగు లోలెవెల్ వంతెనలు గోదావరి నీటిలో మునిగి ఆయా గ్రామాలలోని ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి వరద ఉధృతి ఇలాగే కొనసాగితే నేడు శనివారం ఉదయం వరకు పలు రహదారులు నీట మునిగే అవకాశం ఉంది. గోదావరి నది, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, చెరువుల వద్దకు వెళ్లవద్దని, చెట్ల కింద, శిధిలావస్థలో ఉన్న గృహాలలో ఉండకూడదని, జాలర్లు చేపలు పట్టడానికి వెళ్లరాదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తడిసిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్ల నుండి దూరంగా ఉండాలని, ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో విస్తరించే వ్యాదుల పట్ల ప్రజలు అవగాహన కలిగి వాటిని నివారించడానికి దోమతెరలను ఉపయోగించుకోవాలని, వరదల సమయంలో క్రిమి కీటకాలు, పాముకాటులకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## "దామెర్రుప్పుల సారయ్య-ఊర్మిళ"..జ్ఞాపకార్ధం భూమి విరాళం

**-ముమ్మిడివరం గ్రామం మా తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంతో మరింత అభివృద్ధి..**

**-రాజేశ్వర్ విజయ్ కుటుంబ సభ్యులను అభినందించిన గ్రామప్రజలు అధికారులు**





**సంగెం,ఆగస్టు29(ప్రజాజ్యోతి):** మండలంలోని ముమ్మిడివరం గ్రామానికి చెందిన దామెర్రుప్పుల రాజేశ్వర్ విజయ్ కుటుంబ సభ్యులు వారి తల్లిదండ్రులైన దామెర్రుప్పుల సారయ్య–ఊర్మిళ జ్ఞాపకార్ధం నూతన గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం భూ దానం చేశారు.గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు ప్రభుత్వం కేటాయించగా ప్రభుత్వ భూమి గ్రామంలో లేకపోవడంతో అదే గ్రామానికి చెందిన దామెరుపుల రాజేష్ విజయ్ కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిని రెండున్నర గుంటల భూమిని గ్రామపంచాయితీ నిర్మాణం కోసం గ్రామస్థులు అధికారుల సమక్షంలో ప్రభుత్వానికి అందజేశారు.శుక్రవారం రోజున గ్రామంలో గ్రామ సభ స్పెషల్ అధికారి కార్యదర్శి దినేష్ పెద్ద మనుషుల గ్రామస్తుల సమక్షంలో సభ ఏర్పరచుకొని గ్రామ అభివృద్ధికి సంబంధించిన పనులను దాతల సహకారంతో చేపట్టి దాని ద్వారా గ్రామపంచాయతీ నిర్మాణానికి దాతలుగా ముందుకు వచ్చిన కుటుంబం గొప్ప మనసుతో రెండున్నర గుంటల భూమిని ప్రభుత్వానికి విరాళంగా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంతో కీర్తి శేషులు దామెరుపుల సారయ్య ఊర్మిళ పేర్లతో సుమారు లక్షల విలువచేసే భూ స్థలాన్ని గ్రామ ప్రజల సమక్షంలో ఇచ్చి ఎంతో గొప్పతనం చాటుకున్నారు వారి కుమారులు.ఓ కుటుంబం తమ పెద్దమనసుతో గ్రామానికి విరాళం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచింది అని గ్రామస్తులు అన్నారు.నలుగురికి ఉపయోగపడే గ్రామ పంచాయతీ కావటంతో లక్షల విలువైన భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అందించారని గ్రామస్తులు అన్నారు. **గ్రామ అభివృద్ధి కోసం కృషి...-దాతలు దామెర్రుప్పుల రాజేశ్వర్ విజయ్**గ్రామ పంచాయతీ భవనంలో సర్పంచ్,వార్డు సభ్యులు,కార్యదర్శి కూర్చొని గ్రామ ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు,మౌలిక సదుపాయాల అభివృద్ధి,ఆరోగ్యం,పారిశుద్ధ్యం,తాగు నీటి సరఫరా,జనన,మరణాల నమోదు వంటి అనేక పనులు నిర్వహిస్తారని,ఇది గ్రామం యొక్క పరిపాలనా కేంద్రంగా పనిచేస్తుందని గ్రామ పంచాయతీ భవనంలో చేసే పనులు గ్రామ ప్రజల కోసం ప్రభుత్వ పథకాలను అమలు చేయడం,స్థానిక పన్నులను వసూలు చేయడం,గ్రామ ఆస్తులను పర్యవేక్షించడం వంటివి నిర్వహిస్తారని గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీలు,వీధి దీపాలు ఏర్పాటు చేయడం,వాటిని నిర్వహించడం వంటి పనులు చేపడతారని,ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన చర్యలు తీసుకోవడం,అంటువ్యాధుల నివారణ,పారిశుద్ధ్యం మెరుగుపరచడం వంటి బాధ్యతలు నిర్వహిస్తారని ప్రజలకు ఎన్నో అవసరాలకు గ్రామపంచాయతీ భవనం గ్రామంలో ఉండడం ఎంతో అవసరమని మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంతో మా కుటుంబ సభ్యులు ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రజలకు ఉపయోగపడే పని ఏదైనా నాకు తోచినంత సహాయం చేస్తానని గతంలో మా నాన్న గ్రామ పంచాయతీకి భూస్థలం ఇస్తానని అప్పట్లో చెప్పారని,ఇప్పుడు అది నా చేతుల మీదుగా గ్రామ పంచాయతీకి భూమి ఇచ్చి పదిమందికి ఉపయోగపడే పని చేసినందుకు మా నాన్న ఆత్మ శాంతిస్తుందని అతని గొప్ప మనసుతో మా చేతుల మీదుగా భూమిని దానం చేయడం మాకెంతో అదృష్టమని వారు ఆనందం వ్యక్తం చేశారు.

## మానవతా దృక్పథంతో అంత్యక్రియలు నిర్వహించిన హరిజనులు



**దేవరుప్పుల ఆగస్ట్ 29, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చిలుమోజు శివమాల (75) నా అనేవారు ఎవరూ లేక గత కొంత కాలంగా మండలంలోని సీతారాంపురం ప్రేమసదన్ అనాథ వృద్ధాశ్రమాలయంలో జీవనం కొనసాగిస్తుండేది అయితే ఇటీవల అనారోగ్యం క్షీణించి శుక్రవారం మరణించగా దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన హరిజన కాలనీ వాసులంతా ఏకమై ఉచింగా అంత్యక్రియలు నిర్వహించాలని సంకల్పించుకొని వారంతా ఏకమై ఉత్సాహంగా ముందుకు వచ్చి చితి పేర్చి, డప్పు చప్పులతో అంత్యక్రియలు నిర్వహించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. పలువురికి ఆదర్శంగా నిలిచిన వారి సేవ గుణాన్ని కొనియాడుతూ పలువురు గ్రామ పెద్దలు హరిజనవాసులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింత యాదగిరి భాషిపాక అబ్బయ్య జోగు సోమనర్సయ్య భాషిపాక యాదగిరి చింత యాదనరసింహా చింత ఇస్తారి చింత యాకయ్య చింత ఎల్లయ్య జోగు ఐలుమల్లు జోగు రామచంద్రు జోగు యాదగిరి ఉప్పల ఐలయ్య భాషిపాక ఐలయ్య ఉప్పుల యాకయ్య జోగు సుదర్శన్ భాషిపాక ఎల్లేష్ జోగు మల్లేష్ చింత అశోక్ భాషిపాక ప్రసాద్ చింత సురేష్ జోగు కిరణ్ గ్రామ పెద్దలు కాసాని సత్యనారాయణ కారపోతుల యాదగిరి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘణంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :** మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్. ఏడునూతుల పాఠశాలలో విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, భాషా గౌరవం పెంపొందించేందుకు శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం , తెలుగు భాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జరిపిన జాతీయ క్రీడా దినోత్సవానికి ఫిజికల్ డైరెక్టర్ జి. రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీడలు క్రమశిక్షణ, ఆరోగ్యం, ఐక్యతకు ప్రతీకలని ఆమె వివరించారు. ప్రధానోపాధ్యాయులు నారబోయిన యాకయ్య విద్యార్థులకు ప్రసంగిస్తూ ధ్యాన్‌చంద్ జీవితం అంకితభావానికి, పట్టుదలకు చిహ్నమని, అదే ఆత్మబలం విద్యార్థులు సొంతం చేసుకోవాలని ప్రేరేపించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని తెలుగు ఉపాధ్యాయురాలు ఎం. రజిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ తెలుగు భాష మన ఆత్మ, మన గౌరవం అని, మన సంస్కృతి ఈ భాషను సజీవంగా ఉంచడం మన అందరి బాధ్యత అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు కమల్‌కుమార్, రాంబాబు, సోమేశ్వర్, భాస్కర్, యాదగిరి, మమత, విజయ, ఈర్య, కవిత పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.



# సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

- ఆగస్టు 30లోపు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు అందించాలి
- గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్,పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
- సమావేశంలో మాట్లాడిన జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర దివాకర అన్నారు.శు క్రవారం జిల్లా కలెక్టర్ దివాకర తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్ రావు,గ్రామ పంచాయతీ ఓటర్ లిస్ట్, పోలింగ్ కేంద్రాల లిస్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల జాబితా అప్ డేట్ చేయడం జరుగుతుందని అన్నారు.ములుగు జిల్లా లోని గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డులలో ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ఆగస్టు 28న విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ వారిగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని,రాజకీయ పార్టీల ప్రతినిధులు,ప్రజలు ఈ జాబితా పరిశీలించి ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 30లోపు తెలియ జేయాలని,ఆగస్టు 31 లోపు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా ఎంపీడీవో ఆగస్టు 28న తయారు చేశారని,వీటిపై ఏవైనా అభ్యంతరాలను ఆగస్టు 30 లోపు ఎంపిడిఓ ఆఫీసులో అందించాలని అన్నారు. సెప్టెంబర్ 2న తుది పోలింగ్ కేంద్రాల జాబితా తయారు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రెండవ ప్రముఖ పుణ్యక్షేత్రం కోటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 29:**
తెలంగాణలో రెండవ ప్రముఖ పుణ్యక్షేత్రం కోటంచ లక్ష్మీ నరసింహా స్వామి పుణ్యక్షేత్రమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు.ప్రభుత్వం నుండి 12 కోట్ల రూపాయలు వెచ్చించి ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.గత ప్రభుత్వాలు కోటంచ ఆలయ అభివృద్ధిని మరుగున పడేసారని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే 12 కోట్ల రూపాయలు ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు.భక్తుల సౌకర్యార్థం గుడిని అపురూపంగా తీర్చిదిద్దుతున్నామని అలాగే భక్తులు బస చేసేందుకు విశ్రాంత గదులు,శౌచాలయాలు,షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణాలు చేపడుతున్నామని,ప్రతి ఏటా హోలీ రోజు జరిగే స్వామివారి మహోత్సవానికి సుమారు 6 నుంచి 7 లక్షల మంది భక్తులు వస్తారని వారికి ఎటువంటి లోటు రాకుండా సాధ్యమైనంత త్వరగా ఆలయంలో అన్ని పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నానని ఎమ్మెల్యే తెలిపారు.నిత్యం స్వామి వారిని భక్తులు దర్శించుకుంటారని, ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపాన్ని కూడా నూతన హంగులతో నిర్మిస్తున్నామని, అలాగే ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని,అంజన్న స్వామి దేవాలయల నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం తన అదృష్టమని ఎమ్మెల్యే అన్నారు.అలాగే టూరిస్ట్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మూడు కోట్ల నిధులను మంజూరు చేశారని వాటికి అనుగుణంగా ఈరోజు భక్తులు బస చేసేందుకు బిల్డింగ్ నిర్మాణ పనులు జరిగాయని, అలాగే భూపాలపల్లి ప్రాంత ప్రజలు ముందుకు వచ్చి తమ పేర్ల మీద భక్తులకు వసతి కల్పించేందుకు గదుల నిర్మాణానికి కృషి చేయాలన్నారు.అలాగే కోటంచ జాతరకు వచ్చే అన్ని రహదారులను 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. కోటంచ గ్రామంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నాయని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.లక్ష్మీ నరసింహస్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం చాలామంది రైతులు భూమిని త్యాగం చేసి రహదారుల నిర్మాణానికి తోడ్పడుతున్నారని వారికి తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు.అలాగే కోటంచ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.**రంగయ్యపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్**గౌడ కులస్తుల కోసం రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి సుమారు 15 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.మండలయ్య గుడి నిర్మాణానికి కూడా అధికారులతో సంప్రదించి త్వరలోనే నిర్మించే విధంగా కృషి చేస్తానని అన్నారు. అలాగే గ్రామంలో రజక కులస్తుల దేవాలయ నిర్మాణానికి సుమారు 5 లక్షలతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగింది.ప్రజలు వచ్చే సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రభుత్వాధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

